# సర్వనృత్యం

ప్రఖ్యాత నర్తకుడు రాంగోపాల్ నృత్య ప్రదర్శనాన్ని చూచి అప్పుడే ఇంటికి వచ్చాం. నిజంగా మేము పరవశులమయ్యామనే చెప్పాలి.

రాంగోపాల్ ప్రదర్శించిన నృత్యాల గురించి సూర్యం చెప్పుకుపోతున్నాడు. నేనూ, విశ్వనాథం వింటూ కూర్చున్నాం. అంతలో మా అక్కయ్య



**1963 ఫిలిం ఫాన్ డైరీ:** సంచాలకుడు : మధుమూర్తి

తెలుగు చిత్ర జగతిలో తళతళలాడే తారల ప్రత్యేక చిత్రాలతో, వారి అడ్రసులతో ఆర్ట్ పేపర్‌పై అందంగా తయారౌతోంది. దినచర్య వ్రాసుకోటానికి వీలుగా, ప్లాస్టిక్ కవర్‌తో సుందరంగా, బహూకరణకు ముచ్చటగా ఉండే డైరీ వెల రు 2 లు. రిజిష్టర్డ్ పోస్టు ఖర్చు 50 న.పై. వి. పి. పద్ధతి లేదు. సొమ్ము ముందుగా ఈ దిగువ అడ్రసుకి పంపి కాపీ రిజర్వ్ చేసుకోవాలి. ఏజెంట్లకు 25% కమిషన్ ఇవ్వబడును. వారు కూడా ముందుగా సొమ్ము పంపి ప్రతులు రిజర్వ్ చేసుకోవాలి.

**మధుమూర్తి, సినిమా ఆఫీసు, 19, బద్రయ్యాన్ వీధి, మదరాసు 1.**

YOGIRAJ SHRI UMESHCHANDRAJI

# ప్రవేశ రుసుం లేదు

ప్రతి నెల రు. 100 రు. 50 రు. 25 సంపాదించండి.

## రాంతీర్థ (హిందీ) మాసపత్రిక

నుంచి గ్రేడులలో మూడు మంచి వ్యాసములు ఎంట్రీలుగా పంపండి. సాలీనా చందా రు. 5. కాపీ ధర 50 న.పై. పోస్టేజితో 65 న.పై. అన్ని స్టాల్సులోను, న్యూస్ పేపర్ ఏజంట్లవద్దను, లేదా దిగువచోటను దొరకును:

**RAMTIRTH YOGASHRAM,**
**DADAR, BOMBAY-14.**




PRABHAT
KAKINADA

# సర్పనృత్యం

కాఫీ తెచ్చి మా అందరికీ ఇచ్చింది. కాఫీ తాగాం. కాఫీ తాగిన తరువాత ఇక చెప్పాలా? మా కబుర్లకు వేడి పుట్టింది.

మా కబుర్లను లోపలగదిలో కూర్చుని వింటున్న మా పెద్దనాన్నగారు "ఏమర్రా, నృత్యప్రదర్శనం గురించి కబుర్లాడుకుంటున్నట్టుందే...." అని మేమున్న దగ్గరికి వచ్చారు.

నేను తాగుతున్న సిగరెట్టును వెంటనే ఆర్పేసి ఏమీ తెలీనివాడిలా "ఏమీలేదు పెద్దనాన్నా...." అన్నాను. మా దురదృష్టానికి మా పెద్దనాన్నగారు అక్కడే కూర్చోవాలా?

మా కబుర్లకు బ్రేక్ పడింది. మా పెద్దనాన్నగారే మాట మొదలుపెట్టారు. "ఏం, సూర్యం? నృత్యం గురించి పెద్ద ఉపన్యాసం దంచేస్తున్నావే?" అని ప్రశ్నించారు సూర్యాన్ని.

వాడికి ఏం జవాబు చెప్పాలో బోధపడలేదు. నా ముఖంకేసి చూశాడు.

నేనే కలుగజేసుకుని "ఏమీ లేదు, పెద్దనాన్నగారూ. ప్రఖ్యాత నర్తకుడు రాంగోపాల్ నృత్యప్రదర్శనముంటే చూసొచ్చాం" అన్నాను.

పెద్దనాన్నగారు ఒక నిట్టూర్పు విడిచి "ఏమి నృత్యప్రదర్శనమో!" అన్నారు. ఆయన మాటల్లో ఒక విధమైన ఉదాసీనభావం గోచరించింది నాకు.

కాస్సేపుండి మళ్లీ మొదలుపెట్టారు.

"ఇప్పటివాళ్లు చేసే నృత్యం ఏపాటిదిరా? అందరూ డబ్బుకోసం నృత్యప్రదర్శనలిస్తున్నారు. నిజమైన కళాసేవ చేసేవాళ్లు ఎందరున్నారంటావు? నాకు చూపించు. కళకోసం సర్వస్వాన్నీ త్యాగంచేసి, తమ ఆత్మనే అర్పించుకున్న నిజమైన కళారాధకుడు ఒక్కడైనా ఈ కలియుగంలో ఉన్నాడంటావా?" అని ప్రశ్నించారు పెద్దనాన్న.

"వెనకటికాలంలో అటువంటివాళ్లు ఉండేవారా, పెద్దనాన్నా?" వెంటనే నేను ప్రశ్నించాను.

"ఎందుకు లేరు? వినండి చెబుతాను" అని పెద్దనాన్నగారు కథ చెప్పటానికి ఉపక్రమించారు.

మేము వింటూ కూర్చున్నాం.

"ఇది ఏడెనిమిది శతాబ్దాల క్రితం మాట. ఆ కాలంలో జరిగిన కథ ఇది.

ఒకనాడు దక్షిణభారత సంచారానికని ఉత్తర భారతంనుండి ఒక మహారాజు బయలుదేరాడు. అప్పుడు భారతదేశంలో ఎన్నో చిన్న చిన్న సంస్థానాలు ఉండేవి కదూ? అలాంటి చిన్న సంస్థానమొకటి ఈ మహారాజుది. ఆ మహారాజుగారి వెంట మహారాణి, రాజపరివారమూ వచ్చారు.

దక్షిణ భారతంలో అన్ని పుణ్యక్షేత్రాలను దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించి, తమ

*నిప్పు ముట్టుకుంటే చెయ్యి కాలుతుంది. సరే. కాని, తెలిసేది ఎలా? ఒక రిని అలాంటి సాహసానికి పూనుకొనమనడం అధికారం ఉన్నవారికి చెల్లు. కాని, ఆ కుతూహలం అంతటితో అణగారిపోయేదేనా?*

తీర్థయాత్రను ముగించి, తమ రాజ్యానికి తిరుగు ప్రయాణం కట్టబోయే సమయం ఆసన్నమయింది.

ఇంకొక పుణ్యక్షేత్రాన్ని వారు దర్శించవలసి ఉంది. ఒకరోజు సాయంకాలం ఆ పుణ్యక్షేత్రానికి రాజపరివారం వచ్చింది. దక్షిణభారతంలో పేరుమోసిన పుణ్యక్షేత్రమది. దేవాలయం కూడా పెద్దదే. ఆ కాలపు పద్ధతిప్రకారం దేవాలయాలలో నృత్యం చేయటానికి దేవదాసీలనే వర్తకీమణులుండేవారు. అలాగే ఆ దేవాలయంలో కూడా ఒక దేవదాసి ఉండేది. పూజావిధికి ముందు ఆమె నృత్యప్రదర్శనం ప్రారంభమయింది.

ఆ దేవదాసికి ఇరవై, ఇరవై రెండేళ్ల వయసు ఉండవచ్చు. చాలా అందంగా ఉన్నది. నృత్యం కోసమే సృష్టించబడినట్లున్న అంగసౌష్ఠవం ఆమెది.

ఆమె నృత్యాన్ని చూసి మహారాజు ముగ్ధుడయిపోయాడు. ఆ మహారాజుకు కళన్నా, సాహిత్యమన్నా అభిమానం ఎక్కువ. వారి ఆస్థానంలో ఎందరో కళాకారులకు ఆశ్రయమిచ్చాడు. స్వయంగా మహారాణికూడా నాట్యపారంగతురాలు. కళకు నిజమైన సన్మానం దొరుకుతూన్న చోటంటే అక్కడేనేమో! అటువంటి కళారాధకులైన దంపతులు ఈ నృత్యాన్ని చూసి ముగ్ధులై పోవడంలో ఆశ్చర్యమేముంది?

నృత్యం ముగిసింది. దేవునికి మంగళహారతి అయిన తరువాత తీర్థప్రసాదాలు స్వీకరించారు రాజదంపతులు.

తరువాత మహారాజుగారు దేవుని సన్నిధిలో నృత్యం ప్రదర్శించిన ఆ దేవదాసిని తమ విడిదికి రావాలని ఆహ్వానించారు. కళాకారులకు అంతకన్న గొప్ప గౌరవం ఇంకేముంది? తన తల్లితోగూడి ఆ దేవదాసి మహారాజుగారి విడిదిని ప్రవేశించింది.

మహారాజుగారూ, మహారాణిగారూ రాజోచితమైన మర్యాదలతో వారిని సత్కరించారు. ఇద్దరు ముగ్గురు కళాకారులు ఒకచోట చేరితే దేన్నిగురించి మాట్లాడుకుంటారనేది వేరే చెప్పాలా? ఆ దేవదాసిని తమ రాజ్యానికి రావలసిందిగా ఆహ్వానించారు రాజదంపతులు. తమ ఆస్థానంలోనే ఆశ్రయం పొంది, కళలో పరిపూర్ణతను సాధించవచ్చు అని చెప్పారు. అక్కడ ఆమె నాట్యకళ చిగురించి, పుష్పించి లోకానికంతా పరిమళాన్ని వెదజల్లుతుందని చెప్పారు. ఆ దేవదాసికి ఇష్టమయింది. శైశవావస్థలో ఉన్న తన నాట్యకళ చిగురించి, పుష్పించినట్లయితే ఏ కళాకారుడు దాన్ని కోరుకోడు? అయితే ఆమె తల్లి ఒప్పుకోలేదు. దేవుని సేవకే అంకితమై ఉన్న తన కుమార్తె ఆ దైవసన్నిధిని వదిలి మరొక చోటికి వెళ్లడం శ్రేయస్కరం కాదని ఆమె తల్లి చెప్పింది.

రాజదంపతులు ఎంతో చెప్పిచూశారు. చివరికి తమ ఆస్థానంలో ఆశ్రయాన్ని పొందకపోయినా పరవాలేదనీ, కొన్ని రోజులపాటైనా అక్కడికి వచ్చి నృత్యప్రదర్శనం ఇవ్వవలసిందనీ బలవంతం చేశారు. రాజదంపతులు ఇంతచెప్పిన తరువాత వాళ్ళెలా తిరస్కరించగలరు? సరేనని ఒప్పుకున్నారు.

దేవదాసిని రాజోచితమైన మర్యాదలతో వెంటబెట్టుకుని రాజపరివారం తమ రాజధాని చేరుకున్నారు. వాళ్లుండేది కొన్ని రోజులపాటైనా వాళ్లకోసం ఒక మహలును ఖాళీ చేయించారు. వాళ్లకు సేవచేయడానికి దాసీలను నియమించారు. రాజవైభోగంతో రోజులు గడిచిపోతున్నాయి.

ప్రతినిత్యమూ రాజసభలో ఆమె నృత్యప్రదర్శనం జరిగి తీరవలసిందే. రాధాకృష్ణుల నృత్యం, శివపార్వతీ నృత్యం, శివతాండవ నృత్యం, మయూరనృత్యం—ఇంకా అనేక విధాలైన నృత్యాలను ఆమె ప్రదర్శించేది. ఆ నాట్యముద్ర, ఆ లాస్యవిన్యాసం, ఆ హావభావ ప్రదర్శనం చూసి రాజదంపతులు పరవశులయిపోయేవాళ్లు. రాజ సభాసదులు ముగ్ధులయ్యేవాళ్లు. సుకోమలమైన ఈ అబలలో ఫాలాక్షుని ఉగ్ర

**శ్రీకంఠమూర్తి**

కోపాన్ని తలపింపచేసే మహాశక్తి ఎక్కడ దాగి ఉందోనని అందరూ ఆశ్చర్యపోయేవారు.

ఆ దేవదాసి పరిపూర్ణత సాధించినది ఒక్క నృత్యంలోనే. అది సర్పనృత్యం. రాజసభలో అన్నివిధాల నృత్యాలను ఆమె ప్రదర్శించింది. కాని ఆ నృత్యాన్ని మాత్రం ప్రదర్శించలేదు. దాన్ని ప్రదర్శించకపోవటానికి వేరే కారణం ఉంది.

ఆ నృత్యాన్ని అన్నివేళలా ప్రదర్శించకూడదు. ఆ నృత్యం అన్ని నృత్యాల వంటిది కాదు. ఆ దేవదాసికి గురువైన శంకర నంబియారు "తల్లీ, ఈ నృత్యంలో నీవు పరిపూర్ణతను సాధించావు. సాధారణమైన సందర్భాలలో ఈ నృత్యాన్ని ప్రదర్శించి దీన్ని దురుపయోగపరచవద్దు. కళాజననికి అవమానం చేయవద్దు. అయితే నీ మరణానికి ముందు ఒకసారి.... ఒకే ఒకసారి నటరాజైన పార్వతీశుని ముందు ఈ నృత్యాన్ని ప్రదర్శించి ప్రాణాన్ని త్యజించు. నటరాజుకు నీవు సమర్పించే కానుక ఇదే. నీవు నాకు సమర్పించే గురుదక్షిణకూడా ఇదే!" అని శిష్యురాలికి ఉపదేశించాడు. అదీకాకుండా ఆ నృత్యం ప్రదర్శించేటప్పుడు ఒక సర్పం నిజంగా వచ్చి, నృత్యాన్ని ఆస్వాదించి, నృత్యం ముగిసిన వెంటనే వెళ్లిపోతుందనీ, ఒకవేళ నృత్యంలో తాళం, లయ తప్పితే ఆ సర్పం బుస్సుమని లేచి కాటేసి మాయమైపోతుందనీ ఒక నమ్మకం ఉండేది.

ఈ కారణంతో ఆ సర్పనృత్యాన్ని ప్రదర్శించడానికి ఆ దేవదాసి ఇష్టపడలేదు.

కాని మహారాజుగారికి ఈ విషయం తెలిసిన తరువాత వారు ఊరికే ఉండగలరా? రాజసభలో ఆ సర్పనృత్యం జరిగితీరాలని పట్టుబట్టారు. దానికి దేవదాసి తల్లి ఒప్పుకోలేదు. దేవదాసికి గురువుగారైన శంకర నంబియారుకు వాగ్దానం చేశామనీ, అదీకాకుండా ఆ నృత్యాన్ని ప్రదర్శించడానికి ఒక విధమైన ఆవేశమూ, స్ఫూర్తి కావాలనీ, లేకపోతే నృత్యం అభాసుపాలయి కళకు తీరని అపచారం చేసినట్లవుతుందనీ, తల్లి మహారాజుగారికి చెప్పింది. అన్నిటికన్నా ఆ కాల్పనికమైన సర్పభయం ఒకటుంది కదా? ఒక్కగానొక్క కూతురు ప్రాణాన్ని అది తీసుకుంటే ఇక తనకు దిక్కెవరు?—అని వాపోయింది తల్లి.

కాని మహారాజుగారి మనసుకు వచ్చిన తరువాత అది జరిగితీరవలసిందే కదా!

నృత్యవేదిక చుట్టూ ఆయుధపాణులైన సైనికుల కావలా పెడతామనీ, నృత్యం జరిగే సమయంలో సర్పం రాకుండా తాము చూసుకుంటామనీ ఎలాగైనా ఆ నృత్యం జరిగితీరాలనీ పట్టుబట్టారు మహారాజుగారు.

ఎవరెవరో ఎంతో చెప్పిచూశారు మహారాజుగారికి. స్వయంగా మహారాణిగారే భర్తగారికి చెప్పిచూసింది ఆ కోరికను విరమించుకోండని. కాని ప్రయోజనం లేకపోయింది. మహారాజుగారి ఇష్టం నెరవేరవలసిందే.

మహారాజుగారు తమ నిర్ణయాన్ని మార్చుకోరని తెలుసుకున్న మహారాణి, భర్త దగ్గరికి వచ్చి, తను దేవదాసి తల్లిని ఒప్పిస్తాననీ, ఆ రోజు రాత్రి ఆ సర్పనృత్యం జరిగేటట్టు తను చూసుకుంటాననీ భర్తకు భరోసా ఇచ్చి, దేవదాసినీ, ఆమె తల్లినీ తన అంతఃపురానికి రమ్మని కబురంపింది.

ఆ రోజు రాత్రి ఈ అపూర్వమైన నృత్యప్రదర్శనాన్ని తిలకించడానికి రాజసభఅంతా ప్రేక్షకులతో నిండిపోయింది. ఇంత మంది ప్రేక్షకులున్నా రాజసభలో భయంకరమైన నిశ్శబ్దం రాజ్యమేలుతున్నది. ఆ నృత్యప్రదర్శనానికి తోడుగా ఇంకొక విశేష మేమిటంటే, ఇంకొక దేశం మహారాజుగారు అతిథులుగా రావడం.

నృత్యవేదిక చుట్టూ ఆయుధపాణులైన సైనికులు కట్టుదిట్టంగా కావలా కాస్తున్నారు. కాలం సమీపిస్తున్నకొద్దీ వాద్యసంగీతం ఎక్కువై, ఆ వాతావరణానికి ఒక రౌద్రగంభీరమైన సౌందర్యాన్ని ఇస్తున్నది. నిమిషాలమీద నిమిషాలు దొర్లిపోతున్నాయి. ఇంకా దేవదాసి వేదికమీద ప్రత్యక్షం కాలేదు. అందరూ ఆమె ఆగమనాన్నే ఎదురు చూస్తున్నారు. అర్ధరాత్రి సమీపిస్తున్న సమ

## సర్పనృత్యం

యంలో అంతఃపురంనుంచి మహారాజుగారికి ఒక సందేశం వచ్చింది. స్వయంగా మహారాణిగారే పంపిన సందేశమది. 'నృత్యం ఇంకొక క్షణంలో ప్రారంభమవుతుంది' అని.

ప్రేక్షకులందరూ నృత్యావలోకనానికి సిద్ధంగా కూర్చున్నారు. దేవదాసి రాకకు సూచనగా గంట కొట్టారు. వాద్యసంగీతం హెచ్చారు ఎక్కువయింది. కన్నుమూసి కన్ను తెరిచేలోగా దేవదాసి నృత్యవేదికమీద ప్రత్యక్షమయింది. ఈనాటి దేవదాసి ఇదివరకు నృత్యం చేసిన దేవదాసిలా లేదు. ఆమె వేషభూషణాలు మునుపటిలా లేవు. ఆమె ముఖం గంభీరముద్ర దాల్చి ఉన్నది.

ఒక్కసారి మృదంగం మ్రోగింది. చిరుమువ్వలు 'ఘల్లు' మన్నాయి. నృత్యం ప్రారంభమయింది. సన్నాయి వాద్యం వీనులకు విందుగా వినిపిస్తున్నది. ఆ సన్నాయి వాద్యం ఎలా తృతీయకాలంలో తారస్థాయికి చేరుకుంటున్నదో, అలాగే నృత్యంకూడా భీషణ మనోహరంగా ప్రేక్షకులకు కనిపిస్తున్నది.

దేవదాసి ముఖాన్ని చూసి మహారాజుగారు ఒక్కసారిగా ఎగిరిపడ్డారు. ఆమె ముఖం భయానకంగా ఉన్నది. మళ్లీ ఒకసారి కళ్లు నులుముకుని దేవదాసిని చూశారు. అవును. అదే భయానక మూర్తి. మహారాజుగారు తమ కళ్లను తామే నమ్మలేకపోయారు. నృత్యం జరుగుతున్నది. నృత్యవేదిక చుట్టూ కాపలా కాస్తున్న సైనికులు వేదిక రక్షణలో మగ్నులై ఉన్నారు. ప్రేక్షకులందరూ తన్మయులై తదేకచిత్తంతో నృత్యాన్ని చూస్తున్నారు.

దేవదాసి సంపూర్ణంగా తన నృత్యంలో లీనమై పోయింది. ఉన్నట్టుండి నృత్యవేదికమీద సుందరమైన సర్పం ప్రత్యక్షమయింది. దేవదాసి సమ్ముఖంలో పడగ విప్పి లయబద్ధంగా ఆడుతున్నది. కాపలా కాస్తున్న సైనికులు సర్పాన్ని చూశారు. చూసి ఒక్కసారిగా అదిరిపడ్డారు. 'సర్పం ఎక్కడినుంచి వచ్చింది? ఎలావచ్చింది?' అని వాళ్లలో వాళ్లే చర్చించడం మొదలు పెట్టారు. ఉన్నట్టుండి వేదికమీద ప్రత్యక్షమయినది మాత్రం తెలుసు. అంతమంది ప్రేక్షకులో ఒక్కడైనా ఆ సర్పం తన ముందు పాకి వెళ్లడాన్ని చూడలేదు. మరెలా వచ్చింది? అదే అంతుబట్టలేదు వాళ్లకు. సర్పం నృత్యవేదికమీద పడగవిప్పి ఆడుతూ ఉండడాన్ని అందరూ విచిత్ర విస్మయంతో చూడసాగారు.

నృత్యం ముగియడానికి ఇంక కాస్సేపే ఉంది. దేవదాసి ఇంతవరకు ఆ సర్పాన్ని చూడలేదు. ఆమె నృత్యంలో లీనమైపోయి నృత్యం చేస్తూ ఉండిపోయింది. తన్మయత్వంనుంచి తేరుకుని కింద చూసింది. ఇంకేం. . .గుండె గుభేలు మన్నది.

వాద్యసంగీతం అలాగే వినిపిస్తున్నది. మృదంగం తాళ లయబద్ధంగా ధ్వనిస్తున్నది. సన్నాయి వాద్యం అదేవిధంగా వినిపిస్తున్నది. దేవదాసి ఆ తాళానికి అనుగుణంగా తాళం వేస్తూ, ఇంతవరకు తాళం తప్పలేదు. ఇప్పుడు సర్పాన్ని చూసిందో లేదో ఆమె హృదయం కంపించ నారంభించింది. కాళ్లు వణికాయి. తాళ లయలు తప్పాయి.

ఉన్నట్టుండి వేదికమీదినుంచి ఆర్తనాదం వినవచ్చింది. అందరూ ఆతురతతో వేదికవద్దకు పరుగెత్తారు. దేవదాసి అధోవదనురాలై క్రింద పడి ఉన్నది. సర్పంమాత్రం అక్కడ లేదు. ఎలా మాయమైందో ఎవరికీ తెలీదు.


అంతలో ఎవరో బిగ్గరగా అరిచారు: "వేదిక మీద పడిఉన్నది దేవదాసి కాదు, మహారాణిగారు" అని. ఈ వార్త విన్న ప్రేక్షకుల్లో కలకలం బయలుదేరింది.

మహారాణిగారు మరణించారని చెవిని పడగానే మహారాజుగారు కంగారుగా వేదికవద్దకు పరుగెత్తుకుని వచ్చి చూశారు. అవును. ఆమె నిజంగా మహారాణే. ఆమె శరీరాన్ని కదిపి చూశారు. ఆమె ప్రాణపక్షి ఎప్పుడో ఎగిరి పోయింది."


మా పెద్దనాన్నగారు ఆగారు. మేము గాఢంగా నిట్టూర్చాం. కాస్సేపయిన తరువాత పెద్దనాన్నగారు, "రాజవైద్యులు వచ్చి ఆమెను పరీక్షించినప్పుడు సర్పవిషం ఆమె శరీరంలో వ్యాపించిందని తెలిసింది" అని కథను ముగించారు.

"దీన్ని మీరు నమ్ముతారో, నమ్మరో ?" అని అక్కడినుంచి లేచి వెళ్లిపోయారు పెద్దనాన్నగారు.

మేము మౌనంగా కూర్చుండిపోయాం. ★



NAVIN.



సన్‌జన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము

